ఊరూరా నిరసన నిలదీత

- గ్రామ,వార్డు సభల్లో అధికారుల నిలదీత
- అనర్హులనే ఎంపిక చేశారని గరంగరం
- అధికారుల ఎదుటే ఆందోళన
- నిజమైన అర్హులను ఎంపిక చేయాలని డిమాండ్

శామీర్‌పేట: కేశవరంలో మల్లికార్జున(మల్లన్న) జాతర సందర్భంగా స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

'పది' విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

చీర్యాల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో విజయకుమారి

కీసర, జనవరి 21: పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాధికారి విజయకుమారి అన్నారు. మండల పరిధిలోని చీర్యాల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి డీఈవో ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఆమె మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శశిధర్, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

కాలనీలో కార్పొరేటర్ పర్యటన

ఉప్పల్, జనవరి 21: నాచారం భవానీనగర్‌లో మంగళవారం నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ పర్యటించారు. ఈమేరకు కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో సమస్యల పరిష్కారానికి పైపులైన్ల సామర్థ్యం పెంచాలని, శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్, డీఎస్ఎస్ అధ్యక్షులు రాధాకృష్ణ, నేతలు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న, విఠల్, శ్రీనివాస్, శివ, నరేష్,పాల్గొన్నారు.

నాచారంలో అడిషనల్ కమిషనర్ పర్యటన

నాచారంలోని రైతు బజార్ స్థలాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్

ఉప్పల్, జనవరి 21: నాచారంలోని రైతు బజార్‌లోని సమస్యలను తెలుసుకునేందుకు జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ ఎస్టేట్స్ సామ్రాట్ అశోక్ మంగళవారం రైతుబజార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రైతు బజార్‌లో ప్రాంతంలో పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. ఈ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ మేరకు అడిషనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్టేట్ ఆఫీసర్, ఎల్బీనగర్‌జోన్ డిప్యూటీ ఎస్టేట్ ఆఫీసర్ విజయలక్ష్మి, కాప్రా డిప్యూటీ ఇంజినీర్ బాలకృష్ణ, బిల్ కలెక్టర్ శివరాజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, నేతలు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, యాదగిరి, కట్ట బుచ్చన్న, కిట్టు, మూర్తి, పాల్గొన్నారు.

అవినీతిపై డీసీకి ఫిర్యాదు

కాప్రా, జనవరి 21:కాప్రాసర్కిల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగంలో జరుగుతున్న అవినీతిపైనా, అందుకు బాధ్యులైన అధికారులు, సిబ్బందిపైనా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాప్రా సర్కిల్ బీజేపీ అధికారప్రతినిధి లక్ష్మణ్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు డి.నాదం, వెంకటేశ్వర్లు సర్కిల్ డీసీ జగన్‌కు రాతపూర్వకంగా మంగళవారం ఫిర్యాదు చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్, జనవరి 21: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి వార్డు కౌన్సిలర్ కృష్ణవేణి రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ నాగిరెడ్డి, నాయకులు మర్రి నర్సింహా రెడ్డి, రవీందర్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

మా వెతలు తీర్చండి

జవహర్‌నగర్, జనవరి 21: ప్రగతినగర్‌లో సరైన మౌలిక వసతులు లేక 25ఏండ్లుగా అనేక అవస్థలు పడుతున్నామని, మా వెతలు తీర్చి శాశ్వత పరిష్కారం చూపాలని జవహర్‌నగర్ కమిషనర్ డాకు నాయక్‌కు మంగళవార వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్‌నర్సింహ, ఉపాధ్యక్షుడు ప్రకాష్,కాలనీవాసులుపాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

చర్లపల్లి, జనవరి 21:డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని నేతాజీనగర్, చిన్న చర్లపల్లి తదితర ప్రాంతాల్లోమంగళవారం కార్పొరేటర్ కాలనీవాసులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహేశ్, అశోక్, శ్రీనివాస్, భాస్కర్, నాయకులు ప్రభాకర్, మల్యాద్రి, పాండు ముదిరాజ్, వెంకట్‌రెడ్డి,మల్లేశ్,కాలనీవాసులు ఉన్నారు.

దీప్తి క్రీడాకాలకు స్ఫూర్తి

నేరేడ్‌మెట్, జనవరి 21: పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించి తెలుగు రాష్ట్రాలకు తలమానికంగా నిలిచిన జీవాంజి దీప్తి అర్జున అవార్డుతో మరోసారి గర్వించేలా చేసిందని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం గచ్చిబౌలిలోని కొటక్ పుల్లెల గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమిలో జీవాంజి దీప్తి అర్జున అవార్డుతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా గోపిచంద్ మాట్లాడుతూ దీప్తి క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు.

సర్కారు భూములు కబ్జాకు యత్నిస్తే పీడీయాక్ట్

జవహర్‌నగర్, జనవరి 21: సర్కారు భూములు కబ్జాకుయత్నిస్తే కబ్జాదారులపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తామని కాప్రా తహసీల్దార్ సుచరిత హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో సర్వే నెం. 704, 706లో ప్రభుత్వం క్రీడా మైదానానికి కేటాయించిగా... కొందరు అక్రమార్కులు కబ్జాచేసి దర్జాగా నిర్మాణాలు చేస్తున్నారనే సమాచారం మేరకు మంగళవారం తహసీల్దార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయేంద్ర సాయి, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

కీసర: రాంపల్లిదాయరలో జరిగిన గ్రామసభలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని నిలదీస్తున్న మహిళలు



శామీర్‌పేట: అలియాబాద్ గ్రామంలో జరిగిన గ్రామ సభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

కీసర: నాగారం మున్సిపాల్టీలోని రాంపల్లిదాయరలో పోలీసుబందోబస్తు మధ్య గ్రామసభ

మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో అధికారులను నిలదీస్తుండగా జోక్యం చేసుకుంటున్న పోలీసులు

పోచారం మున్సిపాలిటీ 1వార్డు సభలో ఆందోళన చేస్తున్నప్రజలు.

జవహర్‌నగర్: సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ శాంతి

ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్‌ను ప్రశ్నిస్తున్న స్థానిక మహిళలు

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి వార్డు సభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

మేడ్చల్,జనవరి21: మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం గ్రామసభలు, వార్డు సభలు జరిగాయి. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించి, లబ్ధిదారులకు ఎంపిక కోసం గ్రామాల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో వార్డు, డివిజన్ స్థాయిలో సభలను అధికారులు నిర్వహిం చారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామసభల్లో ప్రభుత్వ తీరుపై ప్రజలు, నాయకులు అసంతృప్తిని వెళ్లగక్కారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవా లని, ఇది నిరంతర ప్రక్రియ చెప్పడంపై మండిప డ్డారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో 10 వార్డుల్లో మంగళవారం గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో యేండ్ల నుంచి ఇండ్లు, రేషన్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిసార్లు దరఖాస్తులు స్వీకరిస్తుందని పెదవి విరిచారు. ప్రజాపాలన దరఖాస్తులు అని ఒకసారి, బీసీ గణన మరోసారి వివరాలు సేకరించిందని, మళ్లీ ఇప్పుడు ఇది నిరంతర ప్రక్రియ, రేషన్ కార్డులు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని చెపుతున్నారన్నారు. దరఖాస్తులు స్వీకరించడమేనా పథకాలు అమలు చేస్తారా మండిపడ్డారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 2, 21 వార్డుల్లో జరిగిన సభల్లో చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు

అర్హులైన వారికి ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. నాగారం మున్సిపాలిటీ 4వ వార్డు ఆర్ఎల్ నగర్ కాలనీలో నిర్వహించిన వార్డు సభలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ, మున్సిపల్ చైర్మన్లు కౌకుంట్ల చంద్రారెడ్డి, వసుపతి ప్రణీత, కమిషనర్లు నాగమణి, మేనేజర్లు చంద్రశేఖర్, వెంకటేశం, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

-అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మా నాన్న ప్రథమ సర్పంచ్ అయినా ఇల్లే లేదు..

రాంపల్లిదాయర గ్రామానికి ప్రథమ సర్పంచ్‌గా 9 సంవత్సరాల పాటు పాలించిన ఇప్పటికే ఇల్లు లేదు. ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో మా నాన్న పేరు లేదు. సర్పంచ్‌గా సేవ చేసి ఉన్న భూమిని కూడా కోల్పాయాడు. -విజయలక్ష్మి ,రాంపల్లిదాయర

ఉన్నోళ్లనే ఎంపిక చేశారు..

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు రేషన్ ర్డు ఇస్తుందనికొండంతఆశగాఎదురు చూశాం. కానీ వార్డు సభలో అధికారులు ప్రకటించిన లిస్టులో నా పేరు లేకపోవడం బాధాకరం.పథకాలకు రేషన్ కార్డే ప్రమాణికమని, రేషన్‌కార్డే లేకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం పారదర్శకత అంటూనే ఉన్నోళ్లకే రేషన్,ఇందిరమ్మ ఇల్లును ఎంపిక చేయడం విడ్డూరం.

–కామధ్రి ప్రేమలత, బీజేఆర్‌నగర్, జవహర్‌నగర్

30 ఏండ్లుగా కిరాయికే ఉంటున్నాం..

గుంట భూమిలేదు. గజం జాగా లేదు నేనెందుకు అర్హురాలును కాలేదో నాకేమి అర్థమైతలేదు. ఈ ఊరికి వచ్చి దాదాపు 30 ఏండ్లు దాటింది అప్పటి నుంచి కిరాయికే ఉంటున్నాం. ఇండ్లు ఇస్తారంటే దరఖాస్తులు పెట్టుకున్నాం.అందరికి వచ్చింది నన్నేమో ముంచింది. మాఆయనకు పానం బాగలేదు.నా అసోంటి గరిబ్‌గాళ్లను ఆదుకుంటరని అనుకున్న ఇందిరమ్మ ఇండ్లైనా ఉన్నోలకు ఇస్తారని ఇప్పుడే తెలిసిండే.

-జ.అనుసూయ, అలియాబాద్

రెండు సార్లు దరఖాస్తు చేసిన

కోపన్ కారటు కోసం ఇప్పటికే రెండు సార్లు పేపర్లు ఇచ్చిన. ప్రజాపాలన దరఖాస్లు చేస్తుర్రంటే అప్పుడిచ్చిన,రాకపోతే మండలాపిసుకు పొమ్మంటె ఆడికి పోయి న పేపర్లు ఇచ్చిన. మొన్న సర్వే అన్నరు. ఇప్పుడొస్తే మీకు రాలేదు అంటుర్రు. ఇంకా ఎన్నిసార్లు మొరపెట్టుకోవాలే.

-కుంచె యాదమ్మ, అలియాబాద్ గ్రామం.

నిజమైన అర్హులు కనిపించరా?

ఈ ప్రభుత్వానికి, అధికారులకు నిజమైన అర్హులు కనిపించరా? దరఖాస్తులు, సర్వేల పేరుతో ఇప్పటికే రెండు మూడు సార్లు ఇంటికి వచ్చి వివరాలు సేకరించారు. చివరికి మీ పేరు లిస్ట్‌లో రాలేదంటున్నారు. ఇది ఎంతవరకు న్యాయం. నేను కిరాయి ఇంట్లో ఉంటున్నాను.ఇల్లు ఉన్నవా ఇందిరమ్మ లబ్ధిదారులు అయ్యారు. ఇప్పటికైన ప్రభుత్వం మళ్లీ సర్వే చేసి అర్హులను గుర్తించాలి

-రాధ, శామీర్‌పేట మండలం.

ఇదేం ప్రజాపాలన

ఇదేం ప్రజాపాలనో అర్థమైత లేదు. దరఖాస్తులు చేసుకుని నెలలు గడుస్తున్నాయి ఇప్పటికి రాలేదు. ఏమైంది సారు మాకు ఇల్లు రాలేదు అంటే మల్లా దరఖాస్తులు చేసుకోవాలంటున్నరు.. ఏండ్లు గడిచిన దరఖాస్తులకే పరిమితం అయ్యేటట్టు కనిపిస్తుంది యవ్వారం.

- శ్రీనివాస్‌గౌడ్, అలియాబాద్ గ్రామం.

పేదలకు న్యాయం చేయని ప్రభుత్వం ఎందుకు?

మా కుటుంబం ఏండ్లుగా అద్దె ఇంట్లో ఉంటున్నం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇల్లు వస్తుదని అనుకున్నం. గతంలో నాకున్న జాగ దగ్గర పోటో తీసుకున్నారు. తీరా గ్రామసభలో లబ్ధిదారుల జాబితాలో తమ పేరు రాలేదు. నిరుపేదలకు న్యాయం చేయలేని ఈ ప్రభుత్వం ఎందుకు?

-సుగుణ, రాంపల్లిదాయర.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం: ఎమ్మెల్యే

చిలుకానగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, జనవరి 21 : అభివృద్ధి, సంక్షేమంలో నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి మంగళవారం అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రూ.49 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పా రు. బ్యాంకు కాలనీలో సంక్షేమ సంఘం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, నార్త్ కల్యాణపురి పార్కులో ఓపెన జిమ్‌ను ప్రారంభించామని తెలిపారు. చిలుకానగర్ డివిజన్ అభివృద్ధి కోసం రూ.80 కోట్ల మేర నిధులు తీసుకువచ్చామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, నేతలు, కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కంప్యూటర్లు, సామగ్రి అందజేత

ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధురా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్‌పార్టీ ఇంచార్జి , ట్రస్టు చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా కళాశాలలో 37 కంప్యూటర్లు, ఎల్ఈడీ స్క్రీన్స్, వైట్ బోర్డ్స్, సిట్టింగ్ చైర్స్, టేబుల్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్, పలువురు నేతలు, కార్యకర్తలు,అధ్యాపకులుపాల్గొన్నారు.

ఆందోళ న వద్దు..ఇది నిరంతర ప్రక్రియ

- లబ్ధిదారుల ఎంపికలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి
- ప్రజలకు కలెక్టర్ సూచన

తూంకుంట మున్సిపల్ వార్డు సభల్లో పాల్గొని మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్.

శామీర్‌పేట, జనవరి 21: ప్రభుత్వం అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలు, వార్డు సభల్లో ఉంచిన జాబితాల్లో ఏవైన అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ ప్రజలకు సూచించారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పర్‌పల్లి వార్డు 2, బొమ్మరాశిపేటలో నిర్వహించిన వార్డు సభలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారు ఆందోళన చెందకుండా గ్రామ సభలు, వార్డు సభల్లో కూడా దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభల్లో అందరి సమక్షంలో చది వి వినిపించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్, మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ, అనంతారం, లక్ష్మాపూర్, ఆద్రాస్‌పల్లి, తూంకుంట మున్సిపాలిటీలోని బాబాగూడ, బొమ్మరాశిపేట, 2, 9, 10 ,13వ వార్డుల్లో సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు, శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకటగోపాల్, ఎంపీడీవో మమతాభాయి, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్‌కుమార్, వ్యవసాయ అధికారి రమేశ్, ఆర్ఐ రాఘవ, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, శ్రీనివాస్, ఏఈ వైశంపాయి, ఏఈవోలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

గంజాయి అమ్ముతున్న ఇద్దరి అరెస్టు చేసిన మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులు

మల్కాజిగిరి, జనవరి 21: గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసిన సంఘటన మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. మౌలాలి అలీ దర్గా ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారంతో రావడంతో పోలీసులు దాడి చేసి మహ్మద్ ఫాసీ మ్, ఫాజల్ భాషను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 1.55కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని ఇద్దరి అరెస్టుచేసి రిమాండుకు తరలించారు. మరో ఇద్దరు మాక్రం అలియాస్ పప్పు, డి మహేష్ కుమార్ గౌడ్‌లు పరారీలో ఉన్నారు.

సెంట్రింగ్ కార్మికుడు మృతి

మృతుడు రాజు

పీర్జాదిగూడ, జనవరి 21: నిర్మాణంలో ఉన్న షట్టర్లపై భాగంలో ఉన్న భీమ్ సెంట్రింగ్ తొలగిస్తుండగా ఓ కార్మికుడు మృతి చెందగా మరో కార్మికుడికి గాయాలైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం...నగరంలోని రామంతాపూర్‌లో నివాసం ఉంటున్న రాజు (47) సెంట్రింగ్ కార్మికుడిగా చేస్తున్నాడు. అయితే మంగళవారం పీర్జాదిగూడ బండిగార్డెన్ సమీపంలో షట్టర్ల కోసం నిర్మాంచిన గోడల పై భాగంలో నిర్మించిన భీమ్ సెంట్రింగ్‌ను తొలగిస్తున్న క్రమంలో ఒక్కసారిగా కూలి రాజుపై పడడంతో ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మృతి చెందాడు మరో కార్మికుడికి గాయాలయ్యాయి. దీంతో మృతుడి కుటుంబసభ్యులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

ఉప్పల్ ప్రశాంత్‌నగర్‌లోని సెయింట్‌మార్క్స్ స్కూల్ లో 'సిమ్' టాలెంట్ టెస్ట్‌లో మొదటి బహుమతిగా గోల్డ్‌మెడల్స్ సాధించిన మేఘన, ద్వితీయ బహుమతిగా సిల్వర్‌మెడల్స్ సాధించిన దుర్దానా ఫాతిమా, ఉమైజా ఫాతిమా, తృతియ బహుమతి సాధించిన అన్య, లిఖిత, నమ్రతలకు అవార్డులు, మెడల్స్, సర్టిఫికెట్స్ అందించిన ప్రిన్సిపాల్ సమీర్ తదితరులు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ఎమ్మెల్యేమర్రిని కలిసి సమస్యలు విన్నవించిన కాలనీవాసులు

నేరేడ్‌మెట్, జనవరి 21: వినాయకనగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ చంద్రగిరికాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఈస్ట్ చంద్రగిరి కాలనీవాసులు బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వాటర్ వర్క్స్ జీఎంతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

చర్లపల్లి, జనవరి 21: గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్ద చర్లపల్లి బస్టాప్ వద్ద గుర్తు తెలియని మృతదేహం(55) ఉండటం గమనించిన ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకొని వెంటనే మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. నిత్యం బిక్షాటన చేస్తూ బస్టాప్‌లో ఉంటారని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మేడ్చల్, జనవరి 21: మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామానికి బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు విద్యుత్ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరాలో అంతరాయం విధిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

కీసర: నాగారం మున్సిపాల్టీ పరిధిలోని కరీంగూడ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కుందన్‌పల్లి, కుందన్‌పల్లి అగ్రికల్చరల్, గోధుమకుంట గ్రామాల్లో కరెంట్ కోతను విధిస్తున్నామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

నోముల బాలమ్మకు ఎమ్మెల్యే నివాళి

శామీర్‌పేట, జనవరి 21: తూంకుంట మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్‌రెడ్డి తల్లి నోముల బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి మంగళవారం పార్థివదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, బాబు, అనిల్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ శ్రేణులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



బాలమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 21: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు న్యూహనుమాన్ నగర్ కాలనీలో రూ.17 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నాయకులు అన్నంరాజు శ్రీనివాస్, కాలనీవాసులు తదితరలు పాల్గొన్నారు.

పథకాలు